"అర్జున విషాద యోగము"

31 వ శ్లోకం:-

"నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ।
న చ శ్రేయోऽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ॥ 31 ॥

"ఓ కేశవ (బ్రహ్మ విష్ణు రుద్ర రూపుడవు) విపరీతములయిన శకునములు నాకు కనపడుచున్నవి. నా బంధువులను యుద్ధములో చంపుట వలన శ్రేయస్సు కలుగునని నాకు అనిపించుటలేదు.

→ ① కేశవ - అందమైన కేశములు కలవాడు. ② కేశి అనే రాక్షసుని (గుర్రం ఆకారంలో) సంహరించినవాడు. ③ క - బ్రహ్మగారు సృష్టికర్త, ఈశ - సంహారకర్త, వ - ఆయన రక్షణ - వ అనేది రక్షణా బీజం అది (అమృత బీజం). మూడు అంశములు ఒకే పరమేశ్వరుని యందు కలిసి ఉన్నవి

→ మనిషి శోకంలో కాని భయంలో కాని, ఉన్నాడంటే వాడికి చుట్టుపక్కల అన్నీ శకునాలు కనపడతాయి. అన్నీ శకునాలు కూడా Bad Movementగా కనపడతాయి, వాడి మనః స్థితిని బట్టి ఉంటుంది. అదే మనస్సు ఉల్లాసంగా ఉంటే అన్నీ మంచి శకునాలే కనపడతాయి. వాడి మనస్సుని బట్టి ఉంటుంది. బయట ఉండే శకునాలు కాదు. కలలో, మంచిగా, చెడ్డగా మంచిగా, చెడ్డగా, భయంగా కలలో చేస్తున్నారు అని అర్థం. కలకి ఒక స్వతంత్రమైన సత్తా ఏం లేదు. జాగ్రదవస్థలో ఉండే సంస్కారాలే స్వప్నావస్థలో అవి ఉద్బుద్ధమవుతాయి. కల అంటే అలాగే ఉంటుంది. కాబట్టి కల కల్ల అని తెలుసుకోవాలి గాని, కలలో మళ్లీ దానికి ఒక వ్యాఖ్యానం చేసే ప్రయత్నం చేయకూడదు. సీతమ్మ చేసింది కదా అంటే మరి సీతమ్మ ఉన్న పరిస్థితి అలాంటిది. అదీ సంగతి. సీతమ్మ చాలా దుఃఖాన్ని అనుభవిస్తూ ఉన్నది ఆ సందర్భంలో ఏ శకునం చూసినా మనకి వ్యతిరేకంగానో, అనుకూలంగా ఉన్నదనో అనిప్పుగా అనిపిస్తుంది

→ మన మనస్సులో ఏ సంస్కారము ఉంటే చుట్టుపక్కల జరిగే ఘటనలకి ఆ అర్థాన్ని మనం చెప్పుకుంటాం. మానవ నైజం అలాంటిది

→ కాబట్టి ఇప్పుడు అర్జునుడు, యుద్ధానికి బయల్దేరేటప్పుడు మంచి ఉల్లాసంగా బయలుదేరాడు అప్పుడన్నీ మంచి శకునాలే కనపడినాయి. ఆ వర్ణన కూడా ఉంది భారతంలో. కాని ఇప్పుడు ఇంక యుద్ధం మీద ఒక రకమైన విరక్తి పుట్టి ఇక ఈ యుద్ధం అనవసరం అనే feeling లో పడిపోయాడు కదా. అందుకని ఇప్పుడు కనపడే ఈ శకునాలు ~~అవి~~ కూడా విరుద్ధమైన శకునాలు కనపడుతున్నాయి.

Assignment — Priority

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

08:00 → మన మనస్సే నుండి, మంచి మార్గంలో నడిపినా, మనల్ని బంధించి చెడుమార్గంలో
నడిపినా మనసే చేస్తుంది. కాబట్టి మనసు విషయంలో జాగ్రత్తగా ఉండాలిగాని
09:00 చుట్టు పక్కల శకునాలు ఇవన్నీ మనసు యొక్క projections తప్ప మరేమీ
కావు. Everything is mind. కాబట్టి Mind ని పట్టుకొని దాన్ని ఎప్పుడూ
10:00 ఇలా watch చేస్తూ ఓహో ఏమి మోసం చేస్తోంది ఈ Mind అని
గుర్తుపడుతూ అలా ఉండాలి

11:00 → నేం ఇప్పుడున్న Mind మోసం చేస్తుంది. హే కేశవా! చూడవోయ్ అన్నీ
శకునాలు చెడు, విపరీతమైన శకునాలు కనపడుతున్నాయి నువ్వు గమనించావా
12:00 అని అంటున్నాడు.

→ ప్రయాణం చేయాలని ఉత్సాహం ఉంటే అన్నీ మంచి శకునాలే ప్రయాణం
Lunch మీద విసుగెత్తి ఇక వనంలో తోస్తుంటే అన్నీ చెడు శకునాలే కనపడే మానసికం
అనిపిస్తుంది. So it is like that, అంతేగాని నాకు అర్థమైనంతలో బాహ్యము
13:00 నందు స్పష్టంగా ఏవో కొన్ని నిమిత్తాలు ఉంటాయని నేను అనుకోవటం లేదు.

→ దీనికి English లో ఓ usage ఉంది. అంతవరకు బాగానే ఉన్నవాడికి
14:00 అన్నీ మంచి నిమిత్తాలు కనపడి ఇప్పుడు చెడు నిమిత్తాలు కనపడుతున్నాయంటే
అర్థం ఏమిటి? - "The Bug has entered his mind".
15:00 The Bug ప్రవేశించినట్లుగా ఒక Idea ప్రవేశించి ఇక వాడు దాన్ని
పట్టుకొని వ్రేలాడతాడు గాని ఆ Idea ని ఒక objective గా పరిశీలించే
16:00 ఆ space వాడికి ఉండదు. Bug has entered the mind అని అంటాడు

→ ఇది మన జీవితంలో మనకు చాలాసార్లు కనపడుతుంది ఈ లక్షణం. ఏదైనా
17:00 మంచి ఉద్యోగం చేస్తున్నారనుకోండి ఓ company లోనో, ఓ office లోనో
ఓ పదేళ్లు, 12 ఏళ్లు చేసిన తరువాత, ఎందుకనో మరి ఉద్యోగం ఈ
18:00 company వదిలి ఇంకో company కి వెళ్లాలి అనే Bug, ఒకటి ప్రవేశిస్తుంది
Mind లోకి. ఇంక ఒకసారి ఆ Bug మనసులో ప్రవేశించిందంటే ఈ company
Eve. ఎందుకూ పనికిరాని company అన్నట్లు, ఎక్కడయినా job వస్తే, అవకాశం
ఉంటే అది అలాగ స్వర్గ భూమి అది అన్నట్లుగాను. అలాగ ప్రవేశించేసి, వాళ్ల
మనసులో ప్రవేశించేసి దొలిచేసి. మొత్తానికి, ఈ company వదిలి ఆ company
కి వెళ్లేదాకా నిద్ర పట్టనీయకుండా చేస్తుంది ఆ Bug అలాంటిది.

Priority | Assignment

→ ఆ అర్జుని యొక్క స్థితి అది. కాబట్టి ఏమంటున్నాడంటే
నాకు అన్నీ అపశకునాలే కనపడుతున్నాయి, కాబట్టి ఈ
యుద్ధంలో నాకు Good ఏమీ కనపడటం లేదు. ఏమిటి?
ఆహవే - యుద్ధం నందు, స్వజనం హత్వా. ఈ స్వజనం అనే
మాట చాలా Important

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

మనవాళ్ళని సంహరించి, మనవాళ్ళని కాపాడితే సంహరించటానికి
అతనికి అభ్యంతరం ఏమీ లేదు.
Eg:- Islamic terrorism

→ It is not serving any purpose for us అని అంటున్నారు
అంటే మనకి purpose serve చేస్తే It is ok fair enough. go
ahed & continue with it.

→ ఈ ఆలోచన ఉండే వ్యాపార చాలా తప్పు అది. కాబట్టి అర్జునుని
యొక్క Discussion ని మీరు ఎప్పుడూ support చేసే ప్రయత్నం
చేయొద్దు. ఇంతలా నేను ఎందుకు చెప్తున్నానంటే లోకంలో అర్జునుడి
Dilemma ని support చేసే అతను చాలా correct గా మాట్లాడాడు
ఈ శ్రీకృష్ణుడు అనవసరంగా అర్జునుని రెచ్చగొట్టాడు అనే ఒక వాదన ఉంది
లోకంలో ఆ వాదన చాలా తప్పు వాదన.

→ అందుకోసం మేము ఏం చేస్తామంటే ఈ ప్రథమ అధ్యాయం జోలికి వెళ్లం
అసలు. అసలైన నిజమైన సంఘర్షణ దగ్గర ఈ Issues అన్నీ ఏం ఉంటాయి. Topic
ఆత్మ స్వరూపానికి, మనకు యొక్క స్థితి గతులకి సంబంధించిన topic
there is no contraversy. whether you know it or you don't
know it. ఇక్కడికి వచ్చేటప్పటికి ఇదంతా కూడా one has to handle
it very carefully. final గా మనం అర్జునుడు అంత మంచిగా చేస్తే,
ఈ శ్రీకృష్ణుడే మా అనవసరంగా చెడగొట్టాడే అనే feeling లో
పడిపోకూడదు. లోకంలో ఆధునికమైన భావజాలం ని ప్రవేశపెట్టేవాళ్ళు చాలా
మంది ఉన్నారు. మహాభారతంలో లేదా ఏమి ధ్వనియు అనే వారదానికి సుబ్రమణ్య
శాస్త్రి గారనే ఒక పెద్దాయన ఎప్పుడో 50-100 years క్రితం పుస్తకం
ఒకటి రాశారు. - సరికొత్త తత్త్వాన్ని ప్రవేశపెట్టారు.

→ Cristian mishinaries - శ్రీకృష్ణుడు యుద్ధానికి support చేశాడు

→ పరాయి జనం హత్య పాపం లేదు. స్వజనం హత్య అంటున్నాడు.
మన బంధువుల రక్తం చిందిస్తే అని అంతే గానీ రక్తం చిందించటానికి అతనికి
ఏం సందేహం లేదు.

→ ఈ స్వజన భావన అది అంటే ఏమిటన్నమాట మనకి అన్నీ emotional
situations అన్నీ comfertable గా ఉంటే స్వధర్మాన్ని మనం ఆచరిస్తాం
ఈ స్వధర్మం అనేది ఒక్కసారి unplesent గా ఉందనుకోండి
We wont do it. అలాగే ఉంటారు కదా! మరి మనుషులంటే
అలాగే ఉంటారు. స్వధర్మాన్ని చేస్తారు, తమ వంతు కర్తవ్యాన్ని చేస్తారు
ఎప్పుడు? అది చాలా plesent గా ఉంటే చేస్తారు అది plesent గా
లేకుంటే నేం చేయం మాకెందుకది అంటారు. అలా ఉండకూడదు

Assignment Priority

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

→ Wether it is plesent or unplesent if it is duty
you have to do it. Eg:- Hangman duty

→

గీత 32 వ శ్లోకం :-

న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ।
కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేనవా ॥ 32 ॥

ఓ శ్రీకృష్ణా! నేను విజయమును, (దాని ద్వారా) రాజ్యమును, (దాని వలన) భోగములను కూడా కోరుట లేదు. ఓ గోవిందా మాకు రాజ్యము తో గాని, భోగంల తో గాని జీవితం తో గాని ఏమి ఉపయోగం (ఏమీ లేదు).

→ ఇది వైరాగ్యం లా వినపడుతుంది. ఈ వాక్యాలన్నీ బాగా లోతైన వైరాగ్యం కలవాడిలా అనిపిస్తుంది కానీ అది వాస్తవం కాదు.

→ శ్రీ కృష్ణా అని సంబోధించాడు. విజయం న కాంక్షే, నేను విజయమును కోరుట లేదు, రాజ్యాధికారాన్ని పదవిని నేను కోరుట లేదు, సుఖాని చ న కాంక్షే - ఈ సుఖమయ్యే వేటినీ కోరటం లేదు. నాకు ఏమీ వద్దంటున్నాడు. ఎంతో వైరాగ్య సంపన్నుడిలా మాట్లాడుతున్నాడు. ఇప్పుడు మీరు ఈ సందర్భంలో చిన్న critical point ఒకటి చెప్తాను చూడండి

→ వేదాంతంలో, రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి జిజ్ఞాస, రెండు జిహాస. జిజ్ఞాస అంటే జ్ఞాతుం ఇచ్ఛా. ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోవాలి అనే దృఢమయిన సంకల్పానికి జిజ్ఞాస అని పేరు.

Secretaries's Day, Indian Civil Service Day • 21 Sunday

→ కొంతమంది వాళ్ళ దగ్గర జిజ్ఞాస ఉండదు జిహాస ఉంటుంది. జిహాస అంటే హాతుం ఇచ్ఛా. ఏవో కొన్ని ఇంట్లో చేయాల్సిన పనులు ఉంటాయి. అవి చేయటం ఇష్టం ఉండదు. Eg:- Bill payment, market నుండి కూరగాయలు etc ఇవన్నీ వదిలిపెట్టేయాలి, ఇవేమి కట్టుకోకూడదు. ఈ పనులన్నీ వదిలిపెట్టేయాలి అని అనిపిస్తుంది.. హాతుం ఇచ్ఛా, త్యక్తుం ఇచ్ఛా. వదిలిపెట్టేయాలి అనే ఆలోచన ఎలా వదిలి పెట్టటం. ఈ స్వామీజీ ఎలాగుంటారు సంచి పట్టుకొని ఇటు అటు వెళ్ళి ఎలాగైనా Enjoy చేస్తున్నారు అనిపిస్తుంది. ఇది జిజ్ఞాస కాదు ఇది జిహాస.

Priority ◄ Assignment ◄

→ అర్జునుడిది ఇది జిహాస. అని అర్జునుడికి సన్యాసం ఇచ్చేస్తే నెల తరువాత Doubts అన్నీ వస్తాయి.

→ నిజమైన వైరాగ్యం కాదు అది గమనించాల్సింది

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

→ తరువాత ఏమంటూ ఉంటే 'కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా'. నిజంగా అగ్రగణ్యులైన విరక్తులు కూడా ఇంత మాట అనలేరు. అలాగ మాట్లాడేస్తున్నాడు.

→ హే గోవింద, నువ్వు అసలు కావాలనుకున్నవాడివే నేను నీ వల్ల అంత simple life జీవించాలి అని అనుకుంటున్నాను అని వాళ్ళ మళ్ళీ స్మరిస్తున్నారు

→ నీకేం లోటు వచ్చింది. అసలు కావాలనుకుంటే నువ్వు సుఖంగా లేవా? రాజ్యాలే చేయాలా సుఖంగా జీవించాలంటే అక్కర్లేదు. చాలా simple గా ఉండి కూడా సుఖంగా జీవించవచ్చు అనేదానికి నువ్వే దృష్టాంతం హే గోవింద, అసలు కాని కూడా నువ్వు ఇంతటివాడివి అయ్యావంటే ఈ అసలుతో పని ఏముంది? కాబట్టి కిం నో రాజ్యేన. నః మాకు రాజ్యేన కిం? నీకు అక్కర్లేని రాజ్యం మాకు మాత్రం ఎందుకయ్యా! నువ్వు అసలు కాని కాలక్షేపం చేస్తేనే ఈ రాజ్య భోగాలన్నీ మాకెందుకు. కిం భోగైః, భోగాలని అనుభవించి ఉంటుంటే ఏమిటి?. అసలు జీవితేన వా కిం?, ఇంతకాలం జీవించి ఉండాలి అని Rule ఏముంది why anybody should live long?. what for suppose one has to die at a given time, ok. he dies. over Death గురించి భయపడాల్సింది ఏముంది?

→ పిల్లవాడు పుడితే, ఏం చేస్తాడో, ఎలా పెరుగుతాడో? అని అప్పుడే పుట్టిన శిశువు గురించి దుఃఖించాలి గాని మరణం గురించి దుఃఖించాల్సింది ఏముంది? మరణించాడంటే, ఈ దుఃఖరూపమైన సంసారము, It comes to an End. It is a blessing Death is a blessing. కాబట్టి Why anybody should pray for a long life? what for I am personally against to such prayers. ఆత్మజ్ఞానం ఇవ్వమని pray చేయాలి లేదంటే అందరికీ సుఖశాంతులని ఇమ్మని Pray చేయాలి అలాంటి prayers ఉండాలి కానీ, నేను ఇంకో పదేళ్ళు ఉండాలి. అదెందుకు? what for

→ విరక్తుడు జీవితం అంతమవుతుందంటే విచారం దుఃఖించడు. విరక్తుల లక్షణం జీవితం అంతమవుతుందంటే పండగ. హమ్మయ్య ఈ సమస్యలన్నీ ఇక కాలక్షేపం చేయక్కర్లేదు రా భగవంతుడా. భగవంతునిలో లీనం అయిపోతే ఆ సమస్య solve అయిపోతుంది. ఇది ఎలాంటిది అంటే తెలుగు వచ్చే సినిమా చూస్తున్నట్లు.

Assignment | Priority

→ కాబట్టి విరక్తుడు అలాగంటే దృష్టికోణంలోనే ఉంటాడు. He may not say it out, But that is his attitude towards life

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

33 & 34 - శ్లోకం : మేము ఎవరి కొరకై రాజ్యమును, భోగములను, సుఖమును కోరుకున్నామో, వారు ప్రాణములను, సంపదలను, విడిచిపెట్టి (విడుచుటకు సిద్ధపడి) ఇదిగో! యుద్ధం నిలిచి ఉన్నారు. ఆచార్యులు, తండ్రులు, కొడుకులు, తాతలు, మేనమామలు, మామలు, మనుమలు, బావమరుదులు మరియు ఇతర బంధువులు ఇక్కడ ఉన్నారు."

08:00 → అర్జునుడు ఒక్క మాటలో చెప్పాలంటే వైరాగ్య ధురంధరుడు కూడా ఇంత బాగా మాట్లాడలేడు. కానీ ఇది వైరాగ్యం కాదు. ప్రసూతి వైరాగ్యం,
09:00 స్మశాన వైరాగ్యం, పురాణ వైరాగ్యం అలాంటి వైరాగ్యం, అంటే అంతలో తాత్కాలికమైన వైరాగ్యం. Eg: పురాణ వైరాగ్యం - ఉపన్యాసం - ప్రవచనం etc

10:00 → Eg: స్మశాన వైరాగ్యం - రామ్ నామ్ సత్య హై.

→ ఈ విధంగా అర్జునుని వైరాగ్యం, స్థాయీ వైరాగ్యం కాదు. standing వైరాగ్యం కాదు.
11:00 కాని చాలా పెద్ద వైరాగ్యం మాటలు మాత్రం మాట్లాడుతున్నాడు. తాత్కాలికంగా ఒక ఆవేశంలో వచ్చిన వైరాగ్యం కానీ యదార్థమైన వైరాగ్యం కాదు.

12:00

33 వ శ్లోకం :

Lunch

"యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాస్సుఖానిచ ।
13:00 త ఇమేవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా ధనానిచ ॥ 33 ॥"

14:00 → అర్జునుడు నైతికంగా మంచి మనిషి, అందుచేతనే శ్రీకృష్ణుడు గీతని బోధించాడు. అయోగ్యుడు అయితే ఎందుకు బోధిస్తాడు?. యోగ్యుడు, కానీ ఇంతటి తీవ్రమైన వైరాగ్యానికి
15:00 సన్యాసానికి అర్హుడు కాడు. అంతమాత్రమే Otherwise He is a wonderful guy He is the right person for getting this teaching also

16:00 ① → అర్జునుడు యుద్ధరంగాన్ని విడిచి వెళ్ళాలనుకుంటున్నది భయం చేత మాత్రం కాదు యుద్ధం అంటే భయపడి పారిపోవాలని కాదు. కృపావేశం చేత కృప, దయ అనే
17:00 Emotion, ఒక సందర్భ శుద్ధి లేకుండా ఒక ఆవేశంగా మారిపోయి వచ్చింది

→ ఎప్పుడూ కూడా Good, positive Emotion ఒక level లో నిలిచి ఉండాలి
18:00 ఆవేశం అయిపోకూడదు. ఆవేశం కింద మారిపోతే దానివల్ల ఏం ప్రయోజనం ఉండదు. కాబట్టి, Eg: మహాత్ములు, బ్రహ్మచారి, పంతులు, ఊపడం. - ఆనందావేశం.

Eve. → కృపా, లేక దయ మంచిదే, కానీ అది ఆవేశంగా మారితే చుట్టుపక్కలవాళ్ళు చాలా సేవ చేయాల్సి ఉంటుంది.

→ కాబట్టి అర్జునుని యొక్క పరిస్థితి, కృపగలవాడు, దయగలవాడు చాలా గొప్ప విషయం But అది ఆవేశంగా మారడం కారణంగా అతను practical Approach అనేది లేదు. వివేకం అనేది ఈ ఆవేశం కారణంగా కోల్పోయాడు. That is one point. దయాగుణం కలవాడు, భయస్వభావం కలవాడు కాదు

② → దుర్యోధనుడు - అన్నీ బహువచనం వాడాడు: మదర్థే త్యక్త జీవితా: whereas అర్జునుని Approach just opposit అర్జునుడు ఏమంటున్నాడంటే

Priority ◀ Assignment ◀

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

మేము యుద్ధం చేసి, యుద్ధంలో గెలిచి, సామ్రాజ్యాన్ని సంపాదించి పాలించేది ఎవరి కోసం? మా భోగాల కోసం కాదు. ఈ నగరంలోని జనులందరూ సుఖంగా ఉండాలని అందుకోసం మేము సామ్రాజ్యాన్ని యుద్ధంలో విజయాన్ని కోరుతున్నాము గాని మా స్వంత సుఖం కోసం మేమెన్నడూ ఈ యుద్ధ విజయాన్ని, సామ్రాజ్యాన్ని కోరుకోలేదు. అనే మాట అంటున్నాడు, which is wonderful concept. a very wonderful Idea that make - అర్జునుడికి చాలా శోభను కలిగించే Idea

→ కాబట్టి దుర్యోధనుని ప్రయత్నమంతా కేవలం స్వార్థ పూరితమైన ప్రయత్నం యుద్ధం అనే ప్రయత్నం, అదే యుద్ధంలో ధర్మరాజు గారు, అర్జునుడు ఇటు పక్షాన నిలబడి ఉన్నా వాళ్ళ Approach స్వార్థపరమైన Approach కాదు. యుద్ధంలో విజయాన్ని సంపాదిస్తే, ధర్మాన్ని నిలబెడితే సామ్రాజ్యంలో ప్రజలందరూ సంతోషంగా ఉంటారు.

Eg:- Election నెగ్గితే - సంపాదన కి బాగు, భారతదేశం అభివృద్ధి బాగు

→ అంటున్నాడు యేషామర్థే కాంక్షితం నః నః కాంక్షితం - మాకు కోరబడినది, ఏమిటి, మేము కోరుకున్నది? రాజ్యం, భోగాః, సుఖాని చ. రాజ్యాన్ని తిరిగి సంపాదించాలని, రాజమర్యాదలు, భోగాలు ఇవన్నీ మాకు లభించాలని తిరిగి ~~అని~~ మేము కోరుకున్నాము. కానీ అసలు మేము ఎందుకు కోరుకున్నాము? కేవలం మాకోసం కాదు. మరి ఎవళ్ళ కోసం కోరుకున్నాము? యేషామర్థే కాంక్షితం - ఏ జనుల, వ్యక్తుల క్షేమం కోసం మేమన్నిటినీ కోరుకున్నామో తే - వాళ్ళే ఇమే - ఇదిగో వీళ్ళందరూనూ. అవస్థితా యుద్ధే - యుద్ధ రంగంలో నిలబడి ఉన్నారు త్యక్త్వా ప్రాణాన్, ధనాని చ - ప్రాణములను విడిచి వచ్చారు.

→ మేము వీళ్ళందరియొక్క క్షేమాన్ని కోరి రాజ్యాధికారాన్ని యుద్ధంలో విజయాన్ని కోరాము గాని కేవలము మాకోసం రాజ్యాధికారాన్ని, విజయాన్ని కోరలేదు. అని అంటున్నాడు అర్జునుడు. So in that respect He is definitely superior to దుర్యోధనా. చాలా నీతిమంతమైన ప్రవృత్తి. But still to యుద్ధం చేయటం నాకిపుడు సమ్మతం కాదు అని అనటం తప్పు

34 వ శ్లోకం

"

ఆచార్యాః పితరః పుత్రాస్తథైవ చ పితామహాః ।
మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధినస్తథా ॥ 34 ॥

08:00
09:00
10:00 → మేము ఎవళ్ళ క్షేమం కోసం విజయాన్ని కోరుకుంటున్నామో వాళ్ళందరూ అన్నాడు. ఎవళ్ళు వాళ్ళు, అందరు ఇక్కడే నిలబడి ఉన్నారు అని అన్నాడు కదా! ఎవళ్ళు వాళ్ళు? ఆచార్యా:
11:00 ఆచార్యులు. పితర: - తండ్రులు, పుత్రా: - కొడుకులతో సమానమైన వాళ్ళు, పితామహా: తాతలు, మాతులా: మేనమామలు. శ్వశురా: - మామలు, పౌత్రా: మనవళ్ళు,
12:00 శ్యాలా: - బావమరుదులు, సంబంధిన: - అనేక రకాల బంధువులు. వీళ్ళందరి క్షేమం కోసమే మాకు రాజ్యం కావాలి, కాని ఆ రాజ్యాన్ని సంపాదించే సందర్భంలో, వీళ్ళందరికీ
Lunch ముప్పు వచ్చే పక్షంలో రాజ్యం వల్ల ఉపయోగం ఏమిటి!

→ ఏదైనా మహా కార్యం సమీపించేటప్పటికి వాడికి మనసులో ఒక Bug ఏదో
13:00 ప్రవేశించి, ఈ పని నాకు వద్దు అని మనసు మార్చుకుంటే ఇంక అంతరంగంలో వాడు ఇక తెలివైన వాడు అయితే, Intelligent person అయితే తను ఈ పని ఎందుకు
14:00 వద్దనుకుంటున్నాడో బోలెడన్ని Arguments చెపుతాడు. ఇలాంటి పొరపాట్లు మనం జీవితంలో చేస్తుంటాం.

15:00 → పొరపాటు చేసేటప్పుడు, ఇది correct ఆ కాదా? అని ఒక రకమైన open mind ఉన్నట్లయితే ఎదుటివాళ్ళు ఇచ్చిన సలహా మనకి ఉపయోగపడుతుంది కానీ వీడిలా open
16:00 mind కూడా ఉండదు. వీడు close చేసుకొని కూర్చుంటాడు. Mind close చేసుకొని కూర్చుంటాడు Already He desided not to do that job. అప్పుడొచ్చి
17:00 సలహా అడుగుతాడు. మహాత్మా మిమ్మల్ని నేను సలహా అడుగుదామనుకుంటున్నాను, నన్ను ఇలా చేయమంటారా? లేక ఇలానా? అని అడుగుతాడు. ఆ సలహా అడిగేటప్పుడు
18:00 ఎలా అడుగుతాడంటే, నేను ఈ మార్గంలో వెళదామనుకుంటున్నాను. ఎందుకంటే ఈ మార్గంలో వెళితే ఇన్ని లాభాలు ఉన్నాయి. అలా కాకుండా ఈ మార్గంలో కాకుండా
Eve. మరో పద్ధతిగా చేసినట్లయితే ఇన్ని నష్టాలు కనపడుతున్నాయి, కాబట్టి నేను ఈ పని చేద్దామనుకుంటున్నాను మీ అభిప్రాయం ఏమిటి అని అడుగుతాడు. అంతేగాని దాన్ని fair గా present చేసి మీ opinion ఏమిటు? అని అడగడు. ఇప్పుడు గనక [illegible] చెప్పింది Correct అని అతని అభిప్రాయాన్ని Correct అని సమర్థించడం కోసం

MAY 2019						
S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

Priority

Assignment

ఎంత బాగా చెప్పారు సలహా అడిగాడు. అతని అభిప్రాయాన్ని నేను [illegible], మొదట్లో వాడ్ని ఈన సలహా అడిగినట్టు అయినా చికాకు పడి, నిర్ణయం తీసుకొని అక్కడినుండి వెళ్ళిపోతాడు. సాధకుడైన మనిషి తాను అనుకున్న దాన్ని Support చేసే Arguments వెదుకుతుంటాడే గాని Neutral గా దర్శించటం మనిషికి చాలా కాదు. ఇది మనం గమనించవలసిన విషయం

Wk 17 మన జీవితంలో ఇలాంటి పొరపాట్లు చాలా చేసి
ఉంటాం. ఒకసారి జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నట్లయితే మనం పొరపాట్లు చేసిన
సందర్భంలో, ఆ పొరపాటుని ఎంతో సమర్థించుకొని ఇదే చేయాల్సిన పద్ధతి
అని సమర్థించుకొని ఉంటాం మనం. అర్జునుడు సరిగ్గా అలాంటి పొరపాటే
చేస్తున్నాడు.

→ ఎందుకంటే ఈ Argument అనేది ఎలా ఉంటుంది అంటే you can
Argue on eighter side. ఏవైపునైనా Argue చేయొచ్చు. Arguments అలా
ఉంటాయి. కాబట్టి It is not the question of Argument It is not the
question of your liking or not liking. It is only one factor that is
" Is it your Duty or not". ఇది గీత యొక్క సందేశం.

→ Arguments వద్దు, Supporting Arguments, Opposing Arguments
ఇవేమి పెట్టుకోవద్దు, Likes, Dislikes పెట్టుకోవద్దు. అది Duty నా అనే ప్రశ్న
వేసుకో. Yes అనే Answer వస్తే, అంతే ఇక you need not think about
it any further go ahed & Do it అంతే. మీకు నిజమైన శ్రద్ధ
సరిగా ఉంటే ఒక మహాత్ముణ్ణి మాత్రం సంప్రదించవచ్చు, వారు
చెప్పినట్లుగా చేయాల్సి ఉంటుంది. మనం అనుకుంటున్నది వారు చెప్పాలి అనే
అభిప్రాయం ఉండకూడదు. చాలా మంది అలాంటి అభిప్రాయంలో ఉంటారు

→ ఒకాయన నాదగ్గరకి వచ్చి - ఆయనకి మనసు సన్యాసం వైపు మళ్లుతుంది
నన్ను సలహా అడిగారు. Next year వచ్చేయండి, మళ్ళీ trip వస్తుంది, నేను
చెప్పాను No Hurry Another 2-3 years తరువాత చూద్దాం అని. we
will see, Now it is not the time you have to study well &
నీకు బాధ్యతలు ఉన్నాయి, ఆ బాధ్యతలని పూర్తి చేయాలి చదువుకోవలసింది
చాలా ఉంది, విజ్ఞానాన్ని సంపాదించాలి, classes Attend చేయాలి. అని
చెప్పాను ఆయనకి.

→ కాబట్టి ఆవేశంలో తొందర పనులు చేయకూడదు. మహాత్ముల యొక్క సలహా
అడిగి వాళ్ళు ఇచ్చిన సలహా మనకి నచ్చకపోయినా పాటించాలి అంతేగాని
మనకి నచ్చేటట్లు వాళ్ళు సలహా ఇవ్వాలి అని మాత్రం ఎప్పుడూ ఎదురు
చూడకూడదు. అలాంటి open mind ఉంటేనే సలహా అడగాలి - లేకుంటే
అడగకూడదు. Eg:- ~~[illegible]~~ ఉలితో సహస్రనామం ప్రేమ పారాయణ

Assignment

Priority

→ మన మనసు మనల్ని ఎంత ప్రలోభ పెడుతుందో మీరు ఊహ కూడా
చేయలేరు. మీరు మీ జీవితాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోండి,
సింహావలోకనం చేసుకోండి, మన మనసే మనల్ని ఎంతో ప్రలోభపెడుతుంది

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

08:00 → అర్జునుడు అలాంటి ప్రలోభంలో పడిపోయి, తన కర్తవ్యాన్ని తానే విస్మరించే
మనస్థితికి చేరుకున్నాడు. భీష్మ వర్గం, ఇంటి రాజుల్ని, ఈ బంధువులు అందరూ
09:00 ఉన్నారు గనక నేను యుద్ధం చేయను అనే స్థితికి చేరుకున్నాడు. ఈ స్థితి particularly
భారత దేశం లో అసలు తగదు ఎందుకంటే India - Pak - (1947) మన బంధువులు
10:00 అందరూ ఉన్నారు, మన Duty ఏమి భారత దేశం వైపు ఉండు
→ Arjuna's Argument అదే, చాలా wrong Argument it is All the way
11:00
" శ్రీ శంకర భాష్యం "
12:00
→ అంశేన కృష్ణః కిల సంబభూవ! - ఈ అంశ చాలా చిత్రమైన ప్రయోగం
Lunch శంకరుల చేత. పౌరాణిక Ideas మధ్యలో ఉన్నాం మనం. శం కరుని అంటారు
ఈ ధర్మమును రక్షించుట కొరకై - ధర్మమును రక్షించుట అంటే ధర్మాన్ని రక్షించుట.
13:00 అది మనం గమనించాలి ధర్మాన్ని రక్షించటం అనేది వేరే ఏమి ఉండదు.
Eg:- Cricket (or) Hockey కి ప్రోత్సాహం - ఆడేవాళ్ళకి ప్రోత్సాహం.
14:00 → ధర్మ శాస్త్రం పుస్తకాలని ఇంకా బాగా ప్రచురించి ఊరికే పంచిపెట్టాలని
అది కాదు ధర్మ రక్షణ అంటే, ధర్మం పాటించేవాడు ఎవ్వరైనా ఉంటే, వాడు
15:00 ధర్మం పాటించటంలో ఆటంకం ఏదైనా ఉంటే, ఆ ఆటంకాలన్నింటిని నివారణ చేసి
వాడి ధర్మాన్ని వాడు పాటించుకునేందుకు తగిన అవకాశం కల్పించాలి. అది ప్రభుత్వం
16:00 యొక్క ధర్మం. ప్రభుత్వం చేయాలి ఆ Duty, శం ధర్మాన్ని రక్షించాలి. అందుకోసమని
ధర్మాన్ని రక్షించి, ధర్మానికి ఆటంకం కలిగించేవాళ్ళని అంటే దుష్టులను శి అంటారు.
17:00 శిక్షించటం కోసము. రక్షించటం రెండు Aspects

శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ. ఈ రెండూ చేస్తే ధర్మం రక్షించబడుతుంది. ఆ
18:00 ధర్మ రక్షణ కోసం భగవానుడు పుట్టాడు అని (పురాణాంశం - కల).
→ దేవకీ, వసుదేవులకి శ్రీకృష్ణుడు జన్మించాడు - అంశేన సంబభూవ.
Eve. → "బ్రాహ్మణత్వస్య హి రక్షణేన - - - - వర్ణాశ్రమా భేదానాం"
సమాజ ధర్మము, వ్యక్తి ధర్మము అని రెండు ఉన్నాయి. సమాజ ధర్మం లో వర్ణ
ఈ మాట ఉంటుంది Eg:- ఒక factory లో finance, Research &
technology, security, physical Labor. సాధారణంగా ఈ నాలుగు రకాల
వాళ్ళు ఒకళ్ళతో ఒకరు దెబ్బలాడు కుంటారు.
co-ordination ఉండదు. తరువాత వాళ్ళలో వాళ్ళకి, ఈ దెబ్బలాట
& హేతువు ఏమిటి అంటే ఒకళ్ళమీద ఒకళ్ళకి అసూయ
ఉంటుంది Eg:- Weakly Coordination Commety meeting
... security labor Head

Priority
Assignment

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

"అర్జున విషాద యోగము"

35 వ శ్లోకము :-

"ఏతాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన।
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే ॥ 35 ॥

→ అర్జునుని యొక్క వాక్యాలు చాలా ఉదారమైన మాటలా కనిపిస్తాయి. చాలా పెద్ద వైరాగ్య సంపన్నుడు పలికిన పలుకులు. కానీ మనం వాటి ఔదార్యాన్ని చూసి భ్రమ పడరాదు. సందర్భం ఉంటుంది దేనికైనా కూడా. సందర్భానుసారంగా మాట్లాడాలి కానీ సందర్భానికి విరుద్ధంగా మాట్లాడకూడదు

→ అశోక చక్రవర్తి తాను సైన్యాధికారుల సందర్భ మిగిలినవారు ఇవాటినుంచి న్యాయం కల్పుకొని భద్ర మతాన్ని ప్రచారం చేయమని పురమాయించాడు వల్ల మాకేమి తెలుసంటే ఈ భద్ర మత ప్రచారం అంటే నేర్చుకోండి, మరి ఈ కత్తులు, కటార్లు పారేయండి అవతల. న్యాయం కల్పుకోవాలి భద్ర మతం ప్రచారం చేయాలి. He was the first person to make India vulnerable for foreign attacks. India & ... ---
ని తెచ్చింది అశోక చక్రవర్తి. కళింగ యుద్ధం అసలు సందర్భం లేని యుద్ధం అవసరమైన చోట యుద్ధాన్ని చేయకుండా అనవసరమైన చోట యుద్ధాన్ని చూసి అవసరమైన చోట యుద్ధాన్ని మానేశాడు. ఈ అశోక చక్రవర్తి యొక్క బిడ్డ మనవాళ్ళు symbol కింద పెట్టుకున్నారు. Nehru ... policy, అశోకుడి తరువాత మళ్ళీ నేనే అనేవారు నెహ్రూగారు - Himalayan Blunder

→ All that is wrong. మనకి దేశానికి అశోకుడు Hero గా ఉండకూడదు ఆదర్శంగా ఉండకూడదు. మనకి ఆదర్శం విక్రమాదిత్యుడు. విక్రమాదిత్యుడు ఆదర్శంగా ఉండాలి రాజ్య పరిపాలనలో ఎవరికి ఆదర్శంగా తీసుకోవాలి రాముని ఆదర్శంగా తీసుకోవాలి. దత్తాత్రేయ మహర్షిని కాదు ఆదర్శంగా తీసుకోవటం సన్యాసానికి దత్తాత్రేయున్ని, రాజ్యపాలనకి రామున్ని, శత్రు సంహారానికి విక్రమాదిత్యుని ఆదర్శంగా తీసుకోవాలి

→ So అర్జునుడు చెప్పే మాటల్లో Don't be carried away by his words. కానీ He is a good guy. దాంట్లో సందేహం ఏమీ లేదు. But Misplaced goodness. Misplaced గా ఉండకూడదు Goodness. Eg :- ... ఉదాహరణ ...

Assignment

Priority

→ కాబట్టి దానం చేసేటప్పుడు పాత్రత నెరిగి దానం చేయాలి, ప్రేమ చూపించేటప్పుడు సందర్భశుద్ధిగా ప్రేమ చూపించాలి. అయోగ్యుడికి దుష్టుడికి ప్రేమ చూపిస్తే, వాడు దాన్ని weakness కింద తీసుకొని వాడు హాని చేస్తాడు. వ్యక్తిగతంగా పర్లేదు. దేశం విషయంలో ఆ పని చేస్తే

MAY 2019

M	T	W	T	F	S	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

36వ శ్లోకం ÷ ఓ జనార్దనా! (దుష్ట జనులను శిక్షించువాడా!) ధృతరాష్ట్రుని పుత్రులను
సంహరించి మాకు ఏమి ప్రీతి కలుగును! (కలుగదు). చంపనున్నప్పటికీ
ఈ దుర్మార్గులను సంహరించినచో మాకు పాపమే చుట్టుకొనును

అధికారం ఏ ఒక్కనికీ లేదు. అర్జునుడికి కూడా ఆ అధికారం లేదు
కానీ అలా మాట్లాడుతున్నాడు. ఏమంటున్నాడంటే హే మధుసూధనా!

→ మధుసూధనా అనే సంబోధనలో ఒక స్వారస్యం ఉంది. మధువు అనే రాక్షసుని సంహారం చేసిన వాడా అని. అంటే నువ్వంటే రాక్షసులనందరినీ సంహరించటమే పనిగా పెట్టుకున్నావు మేము అలా పనిగా పెట్టుకోవలసిన అవసరం లేదు కదా అని స్వారస్యం.

→ హే మధుసూధనా - ఈ బంధువులను అందరినీ సంహరించుటకు నేను ఇష్టపడుట లేదు. అయితే నువ్వు వాళ్ళని సంహరించకుండగా యుద్ధరంగంలో నిలబడి ఉంటే వాళ్ళు ఏమి చేస్తారు! వాళ్ళు వచ్చి సంహరిస్తారు. Fighters you kill or you get killed. అలాంటి పరిస్థితులలో - ధృత. అప - వాళ్ళు నన్ను కొట్టుతున్నా కూడా నేను మాత్రం వాళ్ళని కొట్టాలని అనుకోవటం లేదు. అంటే నేను సహిస్తానే కానీ ఎదురు తిరిగి దెబ్బ కొట్టను. నేను సహిస్తాను. నేను తిరిగి దెబ్బ కొట్టవలసివస్తే, విజయం లభిస్తే రాజ్యం లభిస్తుంది కదా అంటే అతను అంటాడు. అపి త్రైలోక్య రాజ్యస్య - ముల్లోకముల మీద కూడా నాకు ఆధిపత్యం లభించినా కూడా నేను ఎదురు తిరిగి వాళ్ళను కొట్టను. ఈ రాజ్యాధికారం కోసం

→ సంహరింపవలసినది వేరే చెప్పవలెనా! అని అర్థం.

Eg ÷ పుట్టలో పాము - సాధువు - కాబట్టి కరవనే అక్కర్లేదు ఫుత్కార్ అనే ఒక సూచన ఇవ్వటం కూడా అవసరమే. ఇలాంటి statements ఇవ్వకూడదు.

→ సన్యాసులు వాళ్ళు ఉన్నారంటే మానావమానాలకి అతీతంగా జీవిస్తుంటారు. అలాగ యుద్ధంలో ఉన్నవాళ్ళు అలా ఉండకూడదు

→ Eg ÷ [illegible] సంహరించటం - యుద్ధం చేయని దానికి -

→ వాడు కొట్టినా సరే నేను కొట్టను, మనం శాంతి అంటే ఏమవుతుంది, నిష్క్రియగా ఉన్నప్పుడు ఏమి అవుతుందో అదే అవుతుంది కాబట్టి that is not correct.
Arjuna should not have talk like that

36వ శ్లోకం ÷

"నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతి స్యాజ్జనార్దన ।
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః ॥ 36 ॥

JUNE 2019

S	M	T	W	T	F	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

Priority

Assignment

→ జనార్దనా! అని సంబోధిస్తున్నాడు - జనన్ - అర్దయతి ఇతి జనార్దన జనులని పీడించువాడు - Eg - దొంగ.

Wk. 19 → ధార్తరాష్ట్రాన్ నిహత్య - వీళ్లందరూ కూడా ధృతరాష్ట్రుని పుత్రులు కదా।
ధృతరాష్ట్రుడు అంటే మా పెదనాన్న గారు, వాళ్ల అబ్బాయిలే వీళ్లందరూ. వీళ్లందర్నీ
సంహరించి - నిహత్య - కా ప్రీతిః స్యాత్ - మాకు ప్రీతి ఏమి కలుగుతుంది?
అంటే ఏమిటి? పెదనాన్న గారి కొడుకులు కాకపోతే, పరాయి వాళ్లు అయితే
కావలసినంత ప్రీతి కలుగుతుంది

→ పైగా అంటాడు - అస్మాన్ పాపమేవ ఆశ్రయేత్ హత్వైతాన-
ఏతాన్ - వీరిని, హత్వా - చంపి, అంటే వీళ్లందరినీ సంహరిస్తే, మాకు పాపమే
వస్తుందేమో అని అనుకుంటున్నాను. అలా ఎందుకు అన్నాడంటే, ఏతాన్
ఆతతాయినః - వీళ్లు ఆతతాయులు

→ ఈ ఆతతాయి అనే పదాన్ని జాగ్రత్తగా వాడాలి. ఎవరైతే నిద్రపోతుండగా ఇంటికి నిప్పు
పెట్టి చంపుతాడో, లేక అన్నంలో విషం కలిపి చంపుతాడో, రాజు ఆదమరిచి
ఉన్నప్పుడు రాజ్యాన్ని కొల్లగొట్టి, కుట్ర పన్ని తాను సింహాసనాన్ని బలాత్కారంగా
ఆక్రమిస్తాడు, పరస్త్రీని Kidnap చేస్తాడు. ఇలా 6 రకాల దోషాలు
వీటిలో ఏ ఒక్కటి చేసినా వాళ్లని ఆతతాయి అని అంటారు.

→ ధర్మశాస్త్రాలు ఏమని చెప్పారంటే ఆతతాయిని ఏ రకమైన సంకోచం
లేకుండా సంహరించవలసిందే. Modern times - కొన్ని States లో ఇది చెలామణిలో

→ Eg:- Capital punishment

→ ఇక్కడ కూడా ఆతతాయికి సంహారమే శిక్ష. వాడు కనక పారిపోతూ ఉన్నట్లయితే
Arrest చేసి prove చేసి వాణ్ణి Hang చేసి చంపాలి. వాడే రాజ్యాధికారం
లో ఉన్నవాడయితే ఏం చేయాలి? Attack చేసి యుద్ధరంగంలో వాణ్ణి సంహరించాల
ఉంటుంది You can not leave him alone. ఇప్పుడు ఈ దుర్యోధనుడు
పక్కా ఆతతాయి. ఎందుకంటే భీముడికి అన్నంలో విషం కలిపి చంపే ప్రయత్నం
చేశాడు, లక్క ఇంటి దహనం, ద్రౌపదికి సైంధవుడు kidnap, & దుర్యోధనుడు అతన్ని
support చేస్తున్నాడు, రాజ్యాధికారాన్ని అన్యాయంగా ఆక్రమించుకున్నాడు.

→ ఇన్ని రకముల ఆతతాయి లక్షణాలు ఈ దుర్యోధనాదుల యందు పుట్టినవి.
అలాంటివాడి వల్ల యుద్ధం declare చేసినప్పుడు, ఎదురుగుండా ఆతతాయులు ఉంటే
ఆ సంగతి మర్చిపోయాడు అర్జునుడు

→ అంటున్నాడు, ఆతతాయిలైతే వాళ్లు, సంహార యోగ్యులే, No doubt కానీ వాళ్లని
సంహరించటంలో నాకు ప్రీతి ఏమీ కలగటం లేదు, ఉత్సాహం కలగటం
Assignment లేదు. ఎందువల్ల? Priority ఎందుకంటే వీళ్లు మా
పెదనాన్న గారి కొడుకులు గనక. ఆతతాయులు, సంహారయోగ్యులు
అనే విషయాన్ని పక్కన పెట్టి బంధు ప్రీతికి ప్రాధాన్యత ఇస్తున్నాడు.

MAY 2019

M	T	W	T	F	S	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

37వ శ్లోకం :- "ఓ మాధవా (లక్ష్మీపతీ). కావున మాకు బంధువులైన ధృతరాష్ట్ర పుత్రులను వధించుట మాకు తగదు. వారిని సంహరించుట వలన మాకు సుఖము ఎట్లు కలుగును?"

• 37 వ శ్లోకం :-

"తస్మాన్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్స్వబాంధవాన్ ।
స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ ॥ 37 ॥

→ హే మాధవా - మా - ధవ - లక్ష్మీదేవికి భర్త.
→ తస్మాత్ - అందువలన, వయం - మేము, ధార్తరాష్ట్రాన్ హంతుం = ధృతరాష్ట్ర పుత్రులను సంహరించుటకు, న అర్హాః - తగము
→ మేము ధృతరాష్ట్ర పుత్రులను, దుర్యోధనాదులను సంహరించుట తగని పని. ఎందువలన? ఆతతాయులు కదా - ఆతతాయుల్ని సంహరించటం తగని పని ఎందుకు అవుతుంది? తగని పనికదా అంటే - స్వబాంధవా - వాళ్ళు మా బంధువులు గనుక వాళ్ళను సంహరించటం తగదు అని ఒక General rule చెప్తున్నాడు - "స్వజనం హత్వా కథం సుఖినస్యామ" - అంటే ఎవళ్ళనో సంహరిస్తే నిద్రపోతాడు హాయిగా, ఆ సంహరింపబడినవాడు స్వజనం అయితే మట్టుకు కష్టం అదీ సంగతి - Eg:- Criminal judge - Capital punishment -
→ మా బంధువులు వాళ్ళు వాళ్ళందరినీ సంహరించినట్లయితే సుఖం ఎట్లావస్తుంది అని అంటున్నాడు అర్జునుడు ఇంతకు ముందు ఎంతోమందిని సంహరించాడు, ఒకళ్ళని ఇద్దర్ని కాదు, ఎంతెంతో మందిని సంహరించాడు. ఊరికే సంహరించటం కాదు అడవిలో ఒక పశువు మీద కూడా బాణం వేసి సంహరించాడు. వేట - పశువు మీద బాణం వేయటం అనవసరం, పశువుని వాళ్ళ కొట్టేది దేనికి? వినోదం కోసం.
→ కాబట్టి, అర్జునుడు వినోదం కోసం, ఒక ఆట కోసం, ఒక Animal మీద బాణం వేసిన పరిస్థితి ఉంది. కాబట్టి అర్జునుడికి రక్తపాతం కొత్తేమీ కాదు హింసకుడు కదా! But ఇప్పుడు స్వజనం అనే మాట ఏదైతే ఉందో అది that has brought about sudden change in his thinking. అంటే నా అభిప్రాయం అర్జునుడు సర్వత్రా ఉదాత్తుడని Prove చేయటం నా తాత్పర్యం కాదు. That is not what I am trying to say. చాలా దయా గుణం కలవాడు, కృపావిష్టుడు, నిస్వార్థపరుడు. రాజ్యం మీద లాలస లేనివాడు దుర్యోధనుడు అటువంటి వాడు కాదు. But at the same time ఆయన ఇస్తున్న Argument తప్పు అని అంటున్నాను Eg:- Nehru - గారి Argument

JUNE 2019

S	M	T	W	T	F	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

Priority

Assignment